క్లుప్తంగా

నేడు ఆరోగ్య సురక్ష క్యాంప్

హనుమంతునిపాడు: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం మండల పరిధి హనుమంతాపురం గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కె.లలిత, మెడికల్ అధికారి దార్ల సందీప్‌లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య క్యాంప్ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందన్నారు. ప్రత్యేక వైద్య నిపుణులతో అన్ని వ్యాధులకు పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు.

అభివృద్ధి పనులకు రూ.1.08 కోట్లు మంజూరు

సింగరాయకొండ(మర్రిపూడి): కొండపి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో పలు అభివృద్ధి పనులకు జిల్లా పరిషత్ నిధుల నుంచి రూ.1,07,90,000 నిధులు మంజూరు చేసినట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో నిర్వహించిన పల్లె పల్లెకు సురేష్ అన్న సిద్ధం కార్యక్రమంలో ప్రజలు చెప్పిన సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో ఈ నిధులు మంజూరు చేయించానని పేర్కొన్నారు. ఆరు మండలాల్లో మొత్తం 22 అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి స్పష్టం చేశారు.

నేడు వైఎస్సార్ చేయూత చెక్కుల పంపిణీ

హనుమంతునిపాడు: వైఎస్సార్ చేయూత చెక్కుల పంపిణీ కార్యక్రమం మండల కేంద్రం వెలుగు కార్యాలయంలో జరుగుతుందని వెలుగు ఏపీఎం నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగో విడత మండలానికి 1396 మందికి రూ. 2.61 కోట్లు వచ్చినట్లు తెలిపారు. ఎంపీపీ గాయం సావిత్రి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, ఎంపీడీఓ కె.లలిత, వైఎస్సార్ పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొంటారన్నారు.

పొగాకులో అన్య పదార్థాలు తొలగించాలి



టంగుటూరులో వేలం నిర్వహిస్తున్న శ్రీనివాసరావు

టంగుటూరు: పొగాకు బేళ్లలో అన్యపదార్థాలు లేకుండా, బేళ్లు 150 కేజీలు మించకుండా వేలం కేంద్రానికి తీసుకురావాలని నిర్వహణాధికారి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక పొగాకు వేలం కేంద్రానికి గురువారం చింతలపాలెం, దావగూడూరు గ్రామాల రైతులు 192 బేళ్లను వేలానికి తీసుకురాగా 188 కొనుగోలయ్యాయి. గరిష్ట ధర కేజీ రూ.231, కనిష్ట ధర రూ.230, సరాసరి ధర రూ.230.01 పలికింది. వేలంలో మొత్తం 19 మంది వ్యాపారులు పాల్గొన్నారని నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.


ఆలయ పునః నిర్మాణానికి ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న ఆలయ కమిటీ

హనుమంతునిపాడు: మండల పరిధి చిన్నగొల్లపల్లి నాగుల వేటు ఒడ్డున వెలసిన శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ పునః నిర్మాణానికి గురువారం ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సానికొమ్ము జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడుతూ గుడి నిర్మాణాకి రాష్ట్ర దేవాదయ ధర్మాదయ శాఖ ద్వారా రూ. 1.20 కోట్లు మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చిందన్నారు. ఇటీవల చెన్నకేశ్వస్వామి పేరు మీద తిమ్మారెడ్డిపల్లి ఎస్‌బీఐ బ్యాంక్‌లో ఖాతా తెరచి రూ. 20 లక్షలు స్వామి పేరు మీద జమ చేశామన్నారు. దీంతో గుడి నిర్మాణ పనులు చేపట్టేందుకు ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు.

ఎన్నికల కోడ్‌లో విధులు సక్రమంగా నిర్వహించాలి



అవగాహన కల్పిస్తున్న అధికారులు

లింగసముద్రం: రానున్న ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కోడ్ త్వరలో వస్తున్నందున సచివాలయ ఉద్యోగులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని తహసీల్దార్ శ్రీచరణ్, ఎంపీడీఓ శేషుబాబు చెప్పారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సచివాలయ ఉద్యోగులకు ఎన్నికల గురించి అవగాహన కల్పించారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన పోస్టర్లు, ఫ్లెక్సీలు, తీసివేయాలని, రాజకీయ నాయకుల విగ్రహాలు ఉన్నచోట్ల ముసుగులు వేయాలని చెప్పారు. డీటీ టి.ప్రసాద్, పాల్గొన్నారు.

వలంటీర్లు అంకితభావంతో పనిచేయాలి



పామూరులో చేయూత చెక్కు అందిస్తున్న సమన్వయకర్త డాక్టర్ దద్దాల, అధికారులు



దద్దాల నారాయణను సన్మానిస్తున్న పాస్టర్లు

పామూరు: వలంటీర్లు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులని, వలంటీర్లు అంకితభావంతో విధులు నిర్వర్తించి ప్రభుత్వానికి పేరు ప్రతిష్టలు తేవాలని వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. స్థానిక అనిల్ గార్డెన్స్‌లో గురువారం వలంటీర్ల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ వలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ముఖ్యమంత్రి మానసపుత్రులన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా వలంటరీ వ్యవస్థ ద్వారా ప్రతి పథకాన్ని నిజమైన నిరుపేదలకు అందిస్తున్న ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని, ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీ ప్రభుత్వమన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోమారు సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి చేసేందుకు ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గెలుపునకు సహకరించాలని కోరారు. మళ్లీ సీఎంగా జగన్ ఎన్నికైతే వలంటీర్ల వేతనాల పెంపుతోపాటు ఉద్యోగ భద్రతకూడా కలిగించారన్నారు.

వైఎస్సార్ చేయూతతో భరోసా

వైఎస్సార్ చేయూత పథకం పేద మహిళల కుటుంబాలకు ఆర్థిక భరోసా ఇస్తోందని వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. స్థానిక అనిల్ గార్డెన్స్ ఫంక్షన్ హాలులో గురువారం ఏఓ ఊట్ల శ్రీనివాసులు, ఏపీఎం రజనీకుమారి అధ్యక్షతన వైఎస్సార్ చేయూత 4వ విడత సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు చెందిన 45 నుంచి 60 సంవత్సరాల్లోపు వయస్సుగల చేయూత లబ్ధిదారులు 2748 మందికి రూ.5.15 కోట్ల మేర చెక్కులను పంపిణీ చేశారు. పలు విభాగాల నేతలు కల్లూరి రామిరెడ్డి, షేక్ చాంద్ బాషా, యాదాల సాయికిరణ్, పువ్వాడి రాంబాబు, గట్లా విజయ భాస్కర్‌రెడ్డి, అంబటి కొండా రెడ్డి, వైస్ ఎంపీపీ యేసురత్నం, కో ఆప్షన్ నాయబ్ రసూల్, చల్లా సుబ్బారావు, కందుల శ్రీనివాసరెడ్డి, గుర్రం వెంకటేశ్వర్లు, కోటపాటి రవికుమార్‌రెడ్డి, జె.గోవిందయ్య, ఓ.డేవిడ్, షేక్ అబ్దుల్, జి.సుహాసిని, పద్మ, ఎస్.శ్రీను, జి.వెంకటేశ్వరరెడ్డి, యం.గురవయ్య, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు షేక్ బీబీ జాన్, కె.రవికిరణ్ శర్మ, కొత్తూరి రవి, జి.కొండారెడ్డి, అనంతరెడ్డి, పోలు గురవా రెడ్డి, మధు, జి.శ్రీను, పి.సూరి, నీలం రమణయ్య, రాగిపిండి వెంకట భాగ్యలక్ష్మి, కె.రవి కుమార్‌రెడ్డి, మంచికంటి మధు, గాజులపల్లి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

మహిళల రక్షణ సీఎం జగన్‌తో సాధ్యం

పీసీపల్లి: మహిళల రక్షణ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డితోనే సాధ్యమవుతుందని కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ అన్నారు. గురువారం మండల పరిధిలోని వైఎస్సార్ క్రాంతి పథకం స్త్రీ శక్తి భవనంలో 4వ విడత చేయూత కార్యక్రమం నిర్వహించారు. మండలానికి చేయూత కింద మంజూరైన రూ. 2.45కోట్లు చెక్కు అందజేశారు. కార్యక్రమంలో ఏపీఎం సత్యానందం, సర్పంచ్ టి. మరియమ్మ, ఎంపీటీసీ స్వప్న, జిల్లా పీడీసీసీ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పోలు జయరామిరెడ్డి, సర్పంచ్ సంఘ అధ్యక్షుడు పి. వెంకటరావు, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బొర్రారెడ్డి, ఎంపీపీ అత్యాల జఫన్య, ముద్దపాడు ఎంపీటీసీ మూలె నారాయణ, సర్పంచ్ రాజశేఖర్, వై. మోహన్ రెడ్డి, పరిమి వెంకట్రావు, భాస్కర్, మోహన్, మాజీ ఎంపీపీ బి. అంజయ్య, సర్పంచ్ నజీర్ బాషా, ఏఎంసీ మెంబర్లు గాలి నాగేశ్వరరావు, కటికల వెంకటరత్నం, కోఆప్షన్ మెంబర్ నజీర్ బాష, సీసీలు శశిరేఖ, భాస్కర్, భ్రమరాంబ ఉన్నారు.

వలంటీర్లే సంక్షేమ వారధులు

సీఎస్‌పురం (పామూరు): వలంటీర్లే రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సంక్షేమ వారధులని సమన్వయకర్త డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. స్థానిక ఆర్ఎంఎస్ కల్యాణ మండపంలో గురువారం ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు అధ్యక్షతన వలంటీర్లకు వందనం, ఆత్మీయ సమావేశం జరిగింది. వలంటీర్లు అంకితభావంతో పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తేవాలన్నారు. పీడీసీసీబీ చైర్మన్ వైఎం.ప్రసాద్ రెడ్డి, ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, పార్టీ మండల అధ్యక్షుడు బి.వెంకటయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, పార్టీ మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ బుజ్జి, నారాయణస్వామి దేవస్థాన మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు బొర్రాజు రమణయ్య, బత్తుల దేవరాజ్, వాసు, ఖాజా పాల్గొన్నారు.

పాస్టర్ల సమస్యలు పరిష్కరిస్తాం

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వ సంక్షేమ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందని నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. స్థానిక ఏబీఎం కాంపౌండ్ ఆవరణలో ఆరు మండలాల పాస్టర్లతో ఆత్మీయ సమావేశం గురువారం నిర్వహించగా.. ఆయన మాట్లాడుతూ సామాజిక సాధికారతకు దర్పణం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అన్నారు. ఈ సందర్భంగా పాస్టర్ల సంఘ నాయకులు మాట్లాడుతూ జగనన్నను సీఎం చేయడమే లక్ష్యంగా తామంతా పనిచేస్తామని తెలిపారు. 412 మంది పాస్టర్లకు బైబిల్ క్యారియర్ బ్యాగులను అందజేశారు. కార్యక్రమంలో ప్రభు మనోహర్‌దాస్, తాతపుడి సర్వోన్నత కుమార్, రూబెన్, యాకోబు, సుధాకర్, ఏసుదాసు, కటికల వెంకట రత్నం, గోనా దానయ్య, ఒంగోలు డేవిడ్, కౌన్సిలర్ శ్రీరాం సతీష తదితరులు పాల్గొన్నారు. అనంతరం దద్దాల నారాయణను పాస్టర్ల సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు.

ఎన్నికల విధులపై అప్రమత్తంగా ఉండండి

- అధికారులకు కలెక్టర్ దినేష్‌కుమార్ దిశానిర్దేశం



కొండపిలో ఎన్నికల అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

కొండపి(మర్రిపూడి): సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గంలోని అన్ని విభాగాల ఎన్నికల అధికారులు సక్రమంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ ఆదేశించారు. కొండపి రెవెన్యూ కార్యాలయంలో గురువారం నియోజకవర్గ స్థాయిలో వివిధ విభాగాలకు చెందిన ఎన్నికల అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ ఎన్నికలను రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నందున ఓటర్లను ప్రభావితం చేసే అవకాశం ఉందన్నారు. నియోజకవర్గంలో 283 పోలింగ్ స్టేషన్లకు 2 ఈవీఎం మిషన్లు ఏర్పాటు చేసుకోవాలని, సాంకేతిక సమస్య తలెత్తినప్పుడు ఇబ్బంది పడకుండా మరో 20 శాతం మిషన్లు అందుబాటులో ఉంచుకోవాలని స్పష్టం చేశారు. అనంతరం రెవెన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల కంట్రోల్ రూమ్‌ను కలెక్టర్ పరిశీలించారు. రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి, వివిధ గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్లను స్వయంగా పరిశీలించి తగిన సూచనలిచ్చారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, ఏఎస్పీ(క్రైమ్) శ్రీధరరావు, ఒడా వైస్ చైర్మన్ విశ్వేశ్వరరావు, ఈఆర్‌ఓ ఎ.కుమార్, ఆరు మండలలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, సెక్టార్ ఆఫీసర్లు, నోడల్ అధికారులు, ఎస్ఎస్‌టీ సిబ్బంది, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఆరికట్ల కోటిలింగం తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: రానున్న సార్వత్రిక ఎన్నికలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేపడుతున్నట్లు కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అన్నారు. గురువారం స్థానిక ఆర్డీఓ కార్యాలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంను కలెక్టర్ దినేష్ కుమార్ ప్రారంభించారు. కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఏఎంసీ ఆఫీసు ప్రదేశాన్ని కలెక్టర్ పరిశీలించారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, అసిస్టెంట్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, అడిషనల్ ఎస్పీ శ్రీధర్‌రావు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ విశ్వేశ్వరరావు, ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్విన్, డీఎస్పీ ఆర్. రామరాజు, సెక్టార్ అధికారులు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

ఓటర్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలి

టంగుటూరు: రానున్న సార్వత్రిక ఎన్నికలల్లో ఓటర్ల సౌలభ్యం కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అధికారులకు సూచించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను గురువారం ఉదయం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ట్రైనీ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్, ఏఎస్పీ(క్రైమ్) శ్రీధర్‌రావు, కొండపి రిటర్నింగ్ అధికారి కుమార్, ఒంగోలు ఆర్డీఓ విశ్వేశ్వరరావు, తహసీల్దార్ కుటుంబరావు, ఎస్సై నాగేశ్వరరావు, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, మండల ప్రత్యేకాధికారి స్వర్ణలత, పంచాయతీ కార్యదర్శి నర్రా జగదీష్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

పేదల ఆత్మబంధువు జగన్‌మోహన్ రెడ్డి



చెరుకూరులో మాట్లాడుతున్న మంత్రి సురేష్

పొన్నలూరు: రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల ఆత్మ బంధువుగా నిలిచారని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. మండలంలోని చెరుకూరు పంచాయతీలో గురువారం మంత్రి సురేష్ పర్యటించి రూ. 4.90 కోట్లతో నిర్మించిన నూతన సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రం, ఆరోగ్య కేంద్రం, జగనన్న పాల వెల్లువ భవనం, సీసీ రోడ్లు, సైడు కాలువలు, జగనన్న జలజీవన్ మిషన్ ద్వారా నిర్మించిన కుళాయిలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులను, వలంటీర్లను ఇంటి వద్దకే పంపించి అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందజేసి పేదల ముఖంలో సంతోషాన్ని చూస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు 600 వాగ్దానాలతో మాయ మాటలు చెప్పి ప్రజలను మసిపూసి మారేడుకాయ చేసి వ్యవస్థలను భ్రష్టు పట్టించాడన్నారు.

ఆశీర్వదించండి...అభివృద్ధి చేస్తా...

జగనన్న ఆశీస్సులతో మీలో ఒకడిగా కొండపి నియోజకవర్గానికి వచ్చా, ప్రజలు ఆశీర్వదించి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గెలిపిస్తే కొండపి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని మంత్రి సురేష్ పేర్కొన్నారు. గత పాలకుల వల్ల కొండపి అభివృద్ధిలో వెనుకబడిందని, రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన స్వామి ఈ ప్రాంత అభివృద్ధికి చేసింది శూన్యమన్నారు. నియోజకవర్గంలో 15 వేల ఎస్సీ, ఎస్టీ, బీసీల మరుగుదొడ్లు నిర్మించకుండా ఆ డబ్బులను మింగేశారన్నారు. నీరు–చెట్టు పనుల్లో లక్షల రూపాయల నిధులు కమీషన్ల పద్ధతిలో నొక్కేశారన్నారు. కొన్ని నెలలుగా పెండింగ్‌లో ఉన్న ముఖ్యమంత్రి సహాయనిధి దరఖాస్తులను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా జగనన్న పెద్ద మనసుతో 110 మందికి సుమారుగా రూ.1.50 కోట్ల వరకు ఆర్థికసాయం మంజూరు చేశారన్నారు. అలాగే సీసీ రోడ్ల నిర్మాణానికి, తారు రోడ్ల మరమ్మతులు కోసం నిధులు మంజూరు చేయించామన్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన సంగమేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేస్తామని వాగ్దానం చేశారు. జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షుడు మన్నెం రమణయ్య, వైఎస్ ఎంపీపీ అనుమోలు శివయ్య, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కనపర్తి గోవిందమ్మ, సర్పంచ్ కాలే అయ్యన్న, సొసైటీ అధ్యక్షుడు గొర్రెపాటి మహేష్, గొల్లపూడి రవణయ్య, కాటా మల్లికార్జున, సీహెచ్ తిరుపతిస్వామి, కాటా మాధవరావు, వడ్డే మాధవరావు, కాటా సుబ్బారావు, ఓరుగంటి పుల్లయ్య, పంది ఏసోబు, ముట్లూరి ఎలీషా, పలువురు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ప్రభుత్వం ధ్యేయం



చెక్కు అందిస్తున్న పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి

కనిగిరి రూరల్: మహిళా సాధికారతే ధ్యేయంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి అన్నారు. స్థానిక వైకేపీ కార్యాలయంలో గురువారం వైఎస్సార్ చేయూత నాలుగో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. అనంతరం ఏరియా కోఆర్డినేటర్ కత్తి కళ్యాణ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైఎం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నదే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, సుధాకర్ రెడ్డి, ఏపీఎ జీవరత్నం, సీసీలు జిలాని, సుబ్రహ్మణ్యం, శ్రీను, వజ్రమ్మ, వీవోఏలు పాల్గొన్నారు.

రెండో ఆర్బీకేలో అధికారుల విధులు

ఉలవపాడు: మండల కేంద్రమైన ఉలవపాడులోని రెండో రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు అందుబాటులో ఉంటారని ఆయా శాఖల అధికారులు గురువారం తెలిపారు. వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ కార్యాలయాలు లేకపోవడంతో అధికారులను ఎక్కడకలవాలో అర్థం కావడం లేదని మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు ప్రశ్నించారు. దీనికి స్పందిస్తూ ఉద్యాన శాఖాధికారి జ్యోతి, వ్యవసాయశాఖాధికారి తిరుమల జ్యోతి తమ కార్యకలాపాలు రెండో ఆర్బీకే ద్వారా జరుపుతామని తెలియచేశారు.

ఆరోగ్యానికి ప్రత్యేక స్థానం



ఉపకేంద్రాని ప్రారంభిస్తున్న గ్రామ సర్పంచ్, గాయం బలరామిరెడ్డి

హనుమంతునిపాడు: సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఆరోగ్యానికి ప్రత్యేక స్థానం ఇచ్చి ప్రతి సచివాలయ పరిధిలో ఆరోగ్య ఉప కేంద్రాలను ఏర్పాటు చేసి వైద్యులను నియమించారని మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి గ్రామ సర్పంచ్ దేవకరుణమ్మ అన్నారు. గురువారం మండల పరిధి కొండారెడ్డి పల్లి సచివాలయం పరిధిలో రూ. 21 లక్షలతో ఏర్పాటు చేసిన ఆరోగ్య ఉపకేంద్రాని గ్రామ సర్పంచ్ కలుకూరి దేవకరుణమ్మ, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి రిబ్బను కట్ చేసి ఆరోగ్య ఉపకేంద్రాన్ని ప్రారంభించారు. మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, వైస్ ఎంపీపీ రుద్రపాటి శోభ, మెడికల్ అధికారి దార్ల సందీప్, మండల యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్టారెడ్డి, మండల రైతు సంఘ అధ్యక్షులు శ్యామల సాంబిరెడ్డి, మద్ది తిరుపతయ్య, సానికొమ్ము మధుసూదన్ రెడ్డి, సూరి శెట్టి నారాయనస్వామి, ఆదినారాయణ రెడ్డి, సర్పంచ్ కత్తిరాజారావు, ఏరువ వెంకటరెడ్డి, దేవి రెడ్డి వెంకటస్వామిరెడ్డి, కలుకూరి చిన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

మార్క్స్ ఆశయాలు కొనసాగించాలి

కందుకూరు: సీపీఐ ఆధ్వర్యంలో కార్ల్ మార్క్స్ 141వ వర్ధంతి కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పోకూరి మాలకొండయ్య మాట్లాడుతూ ప్రపంచ సమాజాన్ని మార్చిన కార్ల్ మార్క్స్ రచనలు నేటికీ ఈ సమాజ అభివృద్ధికి, పేద, బలహీన కార్మిక వర్గాలకు దిక్సూచిగా మారాయన్నారు. సురేష్‌బాబు, ఆదినారాయణ, మద్దసాని లక్ష్మీనారాయణ, హుస్సేన్, నత్త రామారావు, బి.బాలబ్రహ్మాచారి, ఉప్పుటూరి మాధవరావు, దుర్గాప్రసాద్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పామూరు: స్థానిక గుజ్జుల యల్లమందారెడ్డి భవన్‌లో గురువారం సీపీఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి పార్టీ నాయకులతో కలిసి మార్క్స్ చిత్రపటానికి నివాళులర్పించారు. వజ్రాల సుబ్బారావు, పాలపర్తి మస్తాన్‌రావు, అబ్బిశెట్టి, ప్రసాద్, మహేష్, నారాయణరెడ్డి, ఆంజనేయులు, మల్లికార్జున, హరిబాబు పాల్గొన్నారు.

ఉల్లాసంగా పాఠశాల వార్షికోత్సవం

పొన్నలూరు: మండలంలోని రావులకొల్లు ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం గురువారం ఉల్లాసంగా సాగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రరత్న అవార్డు గ్రహీత కొండపి విశ్వేశ్వరరావు మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదవితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. సర్పంచ్ లక్ష్మీకాంతమ్మ, హెచ్‌ఎం రవిబాబు, ఉపాధ్యాయులు ఇమామ్ హుస్సేన్, మల్లికారాణి, పీఎంసీ చైర్మన్ ప్రకాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాల్లో మెరుగైన సేవలు



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఈశ్వరమ్మ

టంగుటూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన సచివాలయ, వలంటీర్ల వ్యవస్థతో ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలు అందుతున్నాయని సర్పంచి పసుమర్తి ఈశ్వరమ్మ అన్నారు. మండలంలోని కందులూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ, రైతు భరోసా కేంద్రం, అంగన్వాడీ కేంద్రం భవనాలను సర్పంచి ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు చింతపల్లి హరిబాబు, ఉప్పలపాటి రామరాజు, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఆనం సత్యనారాయణరెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఉప్పలపాటి సత్యనారాయణరాజు, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి మన్నం వెంకయ్య, నాయకులు రామిశెట్టి దాసయ్య, పసుమర్తి ఆనందు, కార్యదర్శి శ్యాం సుందర్, వీఆర్వో కృష్ణకిషోర్ పాల్గొన్నారు.

సీఎం వైఎస్ జగన్‌తోనే మహిళాభ్యుదయం



మాట్లాడుతున్న జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి

వెలిగండ్ల: మహిళలను మహారాణులుగా చూడాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని జెడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు, స్థానిక జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నాలుగో విడత వైఎస్సార్ చేయూత పథకం కార్యక్రమం గురువారం నిర్వహించారు. 577 మందికి రూ.10.62 కోట్లు జమ చేశారన్నారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రామన తిరుపతిరెడ్డి, స్థానిక సర్పంచ్ టి.సురేష్ బాబు, సచివాలయ మండల కన్వీనర్ పొల్లా సుబ్రమణ్యం, ఏపీఎం లక్ష్మీనారాయణ, పార్టీ నాయకులు ఎలికే నారాయణ, రమణయ్య, టి.నవకుమార్, కే.వెంకట్రామయ్య, తిరుపతయ్య, టి.నాని, రవీంద్ర, బి.వెంకటరెడ్డి, యం.ఆదిరెడ్డి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

వలేటివారిపాలెం: సమావేశంలో సభ్యులు లేవెత్తిన సమస్యలను సంబంధిత అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని జెడ్పీటీసీ ఇంటూరి భారతి కోరారు. వలేటివారిపాలెం ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ఎంపీపీ మౌనిక అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ రఫీక్ అహ్మద్, వైస్ ఎంపీపీ స్వర్ణ మాలకొండయ్య, ఏఓ హేమంత్ భరత్‌కుమార్, ఏపీఓ ఉమామహేష్, ఎంఈఓ–2 మల్లికార్జున్, ఎలక్ట్రికల్ అసిస్టెంట్ ఇంజినీర్ మధుబాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శిరిష, సీసీలు కుమారి, తిరుమల, వెటర్నరీ డాక్టర్ శ్రీకాంత్, గృహ నిర్మాణ శాఖ ఏఈ శ్రీనాథ్ పాల్గొన్నారు.

చెరువు మరమ్మతులకు భూమి పూజ

టంగుటూరు: సింహపురి ఎక్స్‌ప్రెస్ హైవే లిమిటెడ్ టంగుటూరు టోల్ ప్లాజా ఆధ్వర్యంలో మండలంలోని జమ్ములపాలెం గ్రామ మంచి నీటు చెరువు మరమ్మతులకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతోపాటు మొక్కలు నాటించనున్నట్లు టోల్ ప్లాజా అధికారి సీహెచ్ శివకుమార్ పేర్కొన్నారు. టోల్ ప్లాజా నిధులతో చేపట్టిన ఈ పనులను 45 రోజులల్లో పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. గ్రామస్తులు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో రావూరి ప్రవీణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి అరుణకుమారి, టోల్ ప్లాజా సిబ్బంది ఆనంద్, చక్రవర్తి, శ్రీనివాసరావు, మృత్యుంజయ గణేష్, రాజేష్, నర్సింగారావు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



ప్రచారంలో చైర్మన్ గఫార్, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితా, వైస్ చైర్మన్లు

కనిగిరి రూరల్: అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని 20వ వార్డుల్లో కౌన్సిలర్ పసుపులేటీ దీప, కృష్ణాల ఆధ్వర్యంలో ఇంటింటికీ వైఎస్సార్ సీపీ ప్రచార కార్యక్రమంలో మాట్లాడారు. ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్దన్ రెడ్డి, ఆర్. మాణిక్యరావు, దేవకి వెంకటేశ్వర్లు, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, పండ్ల ఖాదర్, కౌన్సిలర్లు పెన్నా ఏడుకొండలు, రామనబోయిన శ్రీను, దేవరాజ్, జి. అబ్రహం లింకన్, దేవకి సత్యావతి, దాసరి మురళి, దద్దాల రాములు, నాలి వెంకటేశ్వర్లు, చిన్నిగారి కొండలు, విజేత విద్యా సంస్థల అధినేత పి. అరుణోధర్, దాసరి మాల్యాద్రి, షరీఫ్, కనమర్లపుడి లక్ష్మీ మోహన్, డాక్టర్ రసూల్, మన్సూర్, జిలాని, హరీ, మున్నా, బొట్టు శ్రీను, నాగూర్‌బీ, భారతి, ప్యారిజాన్, నాగమణి, గుంటక అంకమ్మ పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ భవనం ప్రారంభం

పీసీపల్లి: స్థానిక్ బజారు సెంటర్ రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ భవనాన్ని శుక్రవారం కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ ప్రారంభించనున్నారు. మాజీ ఎంపీపీ బత్తుల అంజయ్య రూ. 20లక్షల సొంత నిధులతో దాదాపు 300 మంది ఒకే సారి సమావేశమయ్యేలా, భారీ వైఎస్సార్ విగ్రహంతో ఈ భవనాన్ని నిర్మించారు. శుక్రవారం ఇన్‌చార్జి దద్దాల చేతుల మీదుగా జరగనున్న ఈ భవన ప్రారంభోత్సవానికి పెద్ద ఎత్తున పాల్గొని విజయంతం చేయాలన్నారు.

నేడు వైఎస్సార్ చేయూత చెక్కులు పంపిణీ

సింగరాయకొండ(మర్రిపూడి): సింగరాయకొండ మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు వైఎస్సార్ చేయూత చెక్కులు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైస్ ఎంపీపీ సామంతల రవికుమార్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. బీబీసీపుడ్స్ ఎదురుగా ఉన్న ఖాళీస్థలంలో సింగరాయకొండ, టంగుటూరు, జరుగుమల్లి మండలాల లబ్ధిదారులకు మంత్రి ఆదిమూలపు సురేష్ చెక్కు అందజేస్తారని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఉల్లాసంగా పాఠశాల వార్షికోత్సవం

పొన్నలూరు: మండలంలోని రావుల కొల్లు ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం గురువారం ఉల్లాసంగా సాగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్ర రత్న అవార్డు గ్రహీత కొండపి విశ్వేశ్వరరావు మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదవితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీకాంతమ్మ, హెచ్‌ఎం రవిబాబు, ఉపాధ్యాయులు ఇమామ్ హుస్సేన్, మల్లికారాణి, పీఎంసీ చైర్మన్ ప్రకాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.